# 9

# యేసు నిజంగా మరణించినవారిలోనుండి లేచాడా?

క్రొత్త నిబంధన బోధలన్నిటిలో కూడ అనగా యేసు జీవితం, మరణం గూర్చిన విషయాల్లో ఆయన సిలువ మరణం రోమా ప్రభుత్వాలు ఆయన పై వేసిన శిక్ష, ఆయన మరణం నుంచి శరీరకంగా లేవడం అనే దానికంటే ఆయన జీవితము, మరణము అంతటిలో మరేదీ వివాదాస్పదమైనది కాదు. యిది కేవలం సహజమైన మానవ అనుభవానికి ఎంతో దూరంగా ఉంది. ఎందుచేతనంటే, మరణం గూర్చి మనం ప్రస్తావించేటప్పుడు ప్రజలు దానినుండి కోలుకోక పోవటం మనం చూస్తున్నాము సుమా! కొంతమంది వారు చనిపోయామని, కాని తిరిగి లేచామని వాదిస్తారు. కాబట్టి యిదంత కూడ బాహ్య సంబంధమైన క్షనికమైన అనుభవానికి దూరంగా ఉంటుంది. దాని గురించి మనం ఎక్కువగా రుజువులు వెతుకలేము, ఈ ప్రజలు నిజంగా చనిపోయి తిరిగి లేచినప్పటికి యేసును గురించి క్రొత్త నిబంధనలో చెప్పిట్లుగా నిరంతరం జీవించడానికి ఆశించలేరు. వాళ్ళ అనుభవం నిజమైనప్పటికి కూడ అది నిజంగా సమాంతరంగా ఉండదు. ఈ రోజుల్లో మనం గమనిస్తున్న ఒక అపోహకరమైన సంగతేంటంటే, ఎంతో మంది మనుష్యులు పైపై విషయాలను నమ్ముతున్నారే గాని లేఖన భాగాల్లో నమోదైన యేసు యొక్క పునరుత్థానం గూర్చిన వాస్తవాన్ని వారు నమ్మలేక పోతున్నారు.

యేసు యొక్క పునరుత్థానం గురించి ప్రస్తావించినప్పుడు ఎంతో మంది ప్రారంభంలోనే అది "అసాధ్యమైనది" అంటు ఒక్క మాటతో కొట్టిపారేస్తారు. యిది సహజంగా జరుగుతున్న విషయమే. ఎందుచేతనంటే, ఆధునిక విజ్ఞాన శాస్త్రం ఆలాంటి అవకాశాలను యింతవరకు తెలుసుకోలేదు. మనము పలాంది జరుగదు, అసాధ్యం అని అనడం ముఖ్యంగా దైవికపరమైనదాని గురించి చాలా జాగ్రతగా ఉండాలి. యేసు యొక్క పునరుత్థానాన్ని అది జరిగేది కాదు అని ఎవరైన అన్నట్లయితే నిజంగా దేవుడు లేడు అన్నంత అపరాధం కొని తెచ్చుకోవలసి వస్తుంది, అవును కొంతమంది అలాగే చేస్తున్నారు. మనం దేవుడు ఉనికి కల్గివున్నాడు అన్న నిగూఢ సత్యాన్ని స్థిరంగా నమ్మినట్టయితే (అవును దాన్ని తత్వ విధానంలో మనం ఆలోచిస్తే దాన్ని తప్పక ఒప్పుకోవలసిందే, కాదని రుజువు చేయలేము కూడ). ఆలాంట ప్పుడు యేసు యొక్క పునరుత్థానం కూడ "అసాధ్యం కాదని" ఒప్పుకోలేము. మనము దేవునియందు విశ్వాసం ఉంచినట్టయితే పునరుత్థానం *సాధ్యమేనని* అంగీకరిస్తున్నామన్న మాట! తర్వాత అంశం గతంలో మనం గమనించినట్టుగా అది సాధ్యము అయినట్లయితే అది ఎలా *సంభవించింది* అన్న కారణాల కొరకు ప్రశ్నించవలసి ఉన్నది. దీనంతటిని చరిత్రకారుల పని అయ్యివున్నది అంటారు. వారు జరిగిన కొన్ని సందర్భాలను రుజువుగా తీసుకొని వాటి ఆధారంపై జరిగింది అని స్పష్టం చేస్తారు. మనము కూడ యేసు యొక్క పునరుత్థానం గూర్చి అడుగవలసింది అదే: ఆయన మరణంనుంచి లేచాడు అనేదానికి అవకాశాలు ఏమిటి?

### ఈ ప్రశ్న మనపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తుంది?

మనం ముందుకు సాగకముందు ఈ చర్చనీయాంశంలో ఒక క్షణం ఆగి "ఈ ప్రశ్న ఎలాంటి ప్రభావముతో కూడుకొనివున్నది?" అని ప్రశ్నించుకోవాలి. యేసు యొక్క జీవితం ఆయన మరణం గురించి మనము చర్చించుకొనుచుండగా మరి ఆయన పునరుత్థానమనే క్లిష్టమైన అంశాన్ని చర్చించకుండా ఎందుకు వదలిపెట్టాలి? మనము యేసు పునరుత్థానమును గూర్చిన నిశ్చియత కల్గివున్నప్పుడు మనం చరిత్రాత్మకంగాను ఆత్మీయంగాను ఎంతో బలమైన పుణాదిపై నిలుచుండి మన మనస్సులోనికి వస్తున్న అడ్డంకులను అవరోదాలను ఎందుకు కొట్టిపారవేయకూడదు. ఇవన్ని మంచి ప్రశ్నలే, అవి ఆలోచించదగినవి.

నేను కాలేజిలోవున్నప్పుడు ఒక గొప్ప సదస్సుకు హాజరయ్యాను. ఆ సభ గొప్ప మేధావులు నిర్వహించినది. ఆ సమయములో మంచి పేరున్న జర్మను వేదాంతి యేసు యొక్క పునరుత్థానంలోని చరిత్రాత్మక వాస్తవాలు ఏంటి అన్న అంశం మీద మాట్లాడినాడు (అనగా పునరుత్థానం నిజంగా సంభవించిందా! లేదా అనే దానిగురించే) ఈ రచయిత దాదాపు ముప్పై పేజీల పైగా పునరుత్థానం గూర్చిన వాస్తవాలను, అవాస్తవాలను ప్రాముఖ్యమైన ప్రశ్నగా వ్రాసాడు. చివరకు ఏ ముంగింపుకు మాట్లాడాడంటే యేసు ప్రభువు మరణంనుంచి తిరిగి లేచిన, లేవకపోయిన అది ఏమంత పట్టించుకోవలసిన విషయం కాదని ముగించాడు. ఒక ప్రాముఖ్యమైన విషయాన్ని అతడు చేసింది ఏమంటే ఒక ఈస్టరు ఉదయాన్నే ఏ విశ్వాసి అయిన "... తమ హృదయంలో పునరుత్థాన వెలుగు కల్గి ఉంటేచాలు" అని ప్రస్తావించాడు. అంతేగాని ఆ సంఘటన నిజంగా జరిగిందా! అన్న విషయం మాత్రం ముఖ్యం కాదు, ఈ మాటలకు నేను ఎంతో దిగ్భ్రాంతి చెందాను! నాకు అనిపించినప్పుడు యేసు యొక్క పునరుత్థానాన్ని ఆయన మరణం నుంచి లేచిన సత్యాన్ని చారిత్రాత్మకంగా *నిరూపణ చేసికొన* నిశ్చయత కల్గిన వ్యక్తి యేసు యొక్క పునరుత్థానంతో నిమిత్తం లేదని ఎలా చెప్పగలడు? ఈ రోజున అది జరిగితే ఏమి? అది జరుగకపోతే ఏమి? అని అనడం విడ్డూరంగా ఉంది? యింత గొప్ప మేధావి ఒక గొప్ప చారిత్రాత్మక సత్యాన్ని ఎదో ఒక ఆచార మత అనుభవంగా గోటి త్రుంచివేసినట్టు చేయడం ఎంతో నన్ను ఆశ్చర్యపరిచింది.

చంద్రమండలం మీద నడచిన నీల్ ఆంస్ట్రాంగ్ గురించి మరోసారి ఆలోచిద్దాం. అసలు అతడు చంద్రమండలం మీద నడిచినాడా నడవలేదా? ఏదైతేనేం మన మనసుతో "చంద్రమండలం మీద నడిచిన" ఊహాత్మక దృశ్యాన్ని కలిగియున్నా లేకపోయినా అది అంతగా పట్టించుకోవలసిన విషయం కాదు అని చెప్పలేము. యేసు యొక్క పునరుత్థానంలో కూడ యిలాంటి సత్యమే: ఆయన లేచినా లేక లేవకపోయినా సరే. అప్పుడది పునరుత్థానానికి ఒక చారిత్రాత్మక అంశంగా నిలిచిపోతుంది, ఎందుచేతనంటే మనకు ఆయన లేచినాడనడానికి కావలసినన్ని మూలాధారాలున్నవి కాబట్టి, అనగా ఆయన పునరుత్థానాన్ని మనం "రుజువు చేయడం" లేక "రుజువు చేయలేక పోవడం" లాంటిది కాదు గాని అది జరుగుతున్నదన్న వాస్తవాలను చర్చించుకోవడం మాత్రమే సుమా! ఆయన నిజంగా లేచినట్ట*యితే,* యిక మానవ చరిత్రలో అసంబద్ధమైన సందర్భాన్ని మనం కొట్టిపారవేసినట్టే. మేధావి తనానికి సంబంధించిన మనలోని భావం అలా మనం చేయడాన్ని నిరోధిస్తుంది. ఎందుకలా మనం చేయాలి? అవిశ్వాసులు సైతం యిలాంటి పుక్కిట పురాణాలను కొట్టిపారేసే అవకాశం తీసుకోవాలి. విశ్వాసులైతే యేసు యొక్క పునరుత్థానాన్ని ఒక గొప్ప సత్యంగా వారి

హృదయాల్లో నిశ్చయంగా కలిగివుంటారు.

వారి వారి వ్యాఖ్యానాలు ఏమని బయలుపరుస్తున్నాయంటే, క్రొత్త నిబంధన రచయితలు ఈ ప్రశ్న ఎలాంటి ప్రభావం కలిగియుంటుందో అన్న విషయం బాగా ఎరిగియున్నారు. ఈ పునరుత్థానం క్రైస్తవ విశ్వాసానికి బలమైన పునాదిగా నిలుస్తుందని వారికి బాగా తెలుసు. ఈ పునరుత్థానాన్ని గనుక తీసివేసినట్లయితే క్రైస్తవ సందేశాన్నంతటిని నిర్వీర్యం చేసినట్టే అంటూ పౌలు స్పష్టం చేశాడు. 1 కొరింథీయులకు 15:3–5వరకు అతడు యేసు మరణాన్ని, సమాధిచేయబడటం, పునరుత్థానం గురించి వ్రాసినాడు. యివన్ని అతడు కొరింథీయులకు బోధించినటువంటి "మొట్టమొదటి ప్రాముఖ్యమైన" విషయాలు. అతనిలా అన్నాడు,

> మరియు క్రీస్తు లేపబడియుండనియెడల, మేము చేయు ప్రకటన వ్యర్థమే. మీ విశ్వాసమును వ్యర్థమే. దేవుడు క్రీస్తును లేపెనని, ఆయననుగూర్చి మేము సాక్ష్యము చెప్పియున్నాము గదా? మృతులు లేపబడనియెడల దేవుడాయనను లేపలేదు గనుక మేమును దేవుని విషయమై అబద్ధపు సాక్షులముగా అగపడుచున్నాము. మృతులు లేపబడని యెడల క్రీస్తుకూడ లేపబడలేదు. క్రీస్తు లేపబడనియెడల మీ విశ్వాసము వ్యర్థమే, మీరింకను మీ పాపములోనే యున్నారు. అంతేకాదు, క్రీస్తునందు నిద్రించిన వారును నశించిరి (1 కొరింథీయులకు 15:14–18).

పౌలు తానేమి బోధించాడో దాని ప్రభావంనుండి తప్పుకోలేదు. యేసు మన పాపాలకోసం మన రక్షణార్థమైన త్యాగం చేసినాడు అనే సువార్త సందేశం – పునరుత్థాన సత్యం పై ఆధారపడి యున్నదన్న వాస్తవాన్ని ఏవిధంగా వెనుకాడకుండ బోధించాడు.

"పునరుత్థాన రహిత" క్రైస్తవ్యం ఎందుకుండకూడదు? ఎందుకంటే, అలా అయినా అంతా బాగానేవుంటుంది ఏంపర్వాలేదు. అందరు అప్పటికి యేసును ఆయన బోధలను గౌరవిస్తారు అని మంచి నడవడినిస్తాయిగదా – కాని పౌలు విధానంలో అదికాదు మనకు ఉండవలసిన శ్రద్ధాబాధ్యతలు. రోమీయులకు 1:1–4లో అతడు ప్రకటించిన సువార్త యొక్క సంక్షిప్త వివరణయున్నది:

> ... దేవుని సువార్తనిమిత్తము ... యేసుక్రీస్తు, శరీరమునుబట్టి దావీదు సంతానముగాను మృతులలోనుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూపింపబడెను.

పునరుత్థానం ద్వారా "యేసు దేవుని కుమారుడని *ప్రకటించడంలో*" పౌలు యొక్క భావమేంటి (నొక్కి చెప్పింది నాది)? కొందరు ఈ మాటలు గురించి ఏమనుకుంటున్నారంటే, యేసు తన పునరుత్థానం *ద్వారా* అనగా మరణంనుండి లేవడం ద్వారా దేవుని కుమారుడనని నిరూపించుకున్నాడని. యిది పౌలు యొక్క దృక్పథం కాదు. కేవలం యేసు యొక్క "పునరుత్థానం" ఆయనను దేవుని కుమారునిగా చేయలేదు. పౌలు ఉద్దేశంలో అది ఆయనను "దేవుని కుమారునిగా చూపెట్టింది." యేసు తానేమని చెప్పుకున్నాడో దాన్ని పునరుత్థానం రుజువుచేసి చూపింది. యేసు మరణంనుండి తిరిగి లేవడాన్ని గూర్చిన సత్యాన్ని పౌలు తన వ్యక్తిగతంగా అంగీకరించాడు అందువల్ల ఆయనే ఇశ్రాయేలీయులకు నిజమైన మెస్సీయగా గుర్తించాడు అంతేగాని గతంలో తాను యేసును ఒక మోసగానిగా గుర్తించినట్లు కాదు (అపొస్తలుల కార్యములు 9:1–5; 1 కొరింథీయులకు 9:1).

ఈ విధానంలో యేసు యొక్క పునరుత్థానాన్ని అర్థం చేసుకున్నది పౌలు ఒక్కడు మాత్రమే కాదు. అపొస్తలుల కార్యములు 2:14-36లో "మొట్టమెదటి క్రైస్తవ సందేశం" యొక్క సారాంశాన్ని చూస్తాం. యేసు యొక్క సిలువ మరణం గురించి, ఆయన పునరుత్థానం గురించి ప్రస్తావించబడడం ద్వారా ఆయన వ్యక్తిత్వాన్ని గూర్చి స్పష్టం చేయడం జరిగింది. పేతురే ఈ ప్రసంగీకుడు (వక్తి). యెరూషలేంలో ఆ పెంతెకోస్తునాడు (2:1-13) హాజరైన జన సందడిలో జరిగిన విషయాన్ని కళ్ళారా చూచినది యోవేలు 2:28లో ప్రవచించబడిన యేసు యొక్క మెస్సీయ ప్రవచనం నెరవేర్పు, యేసును గురించి ప్రస్తావించడం మొదలుపెట్టినాడు (అపొస్తలుల కార్యములు 2:22). యేసు యొక్క జీవితం, ఆయన మరణం చివరకు ఆయన పునరుత్థానం అన్న అంశం మీద పేతురెంత త్వరగా ప్రకటించాడో గమనిద్దాం. అదే అతని ప్రసంగానికి అయువుపట్టు (2:22, 23). అతడు కీర్తనలు 16 అధ్యాయంలో ప్రవచనాత్మకంగా *ఒకరు* లేస్తారు అన్నట్లు చెప్పబడినదాన్నే పేతురు చర్చనీయాంశముగా స్పష్టం చేశాడు: "నీవు నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు నీ పరిశుద్ధుని కుళ్లుపట్ట నియ్యవు. నాకు జీవమార్గములు తెలిపితివి" (2:27). దావీదు మాత్రం తనను గురించే చెప్పుకున్నాడు అని మాత్రం కాదు దాని అర్థం. ఎందుచేతనంటే దావీదు మరణించాడు సమాధి చేయబడినాడు కాబట్టి. ఇప్పటికి ఆయన సమాధి ఉనికి కలిగియున్నది. అందువల్ల పేతురు అనేదేమంటే దావీదు తనను గురించే చెప్పుకోవడం*లేదు* "క్రీస్తు [మెస్సీయ] యొక్క పునరుత్థానం" గురించే మాట్లాడుచున్నాడు (2:31). తరువాత యిలా ముగిస్తున్నాడు, "మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను" (2:36). ఈ పునరుత్థానం యేసును, ప్రభువుగాను క్రీస్తు (మెస్సీయ) గాను సూచిస్తుంది. యిదంతా లేనట్టయితే ఆయన కేవలం మెస్సీయ అని చెప్పుకొనే ఒక నటన చేసినవాడవుతాడు.

మరణించిన వారిలోనుండి యేసు లేచాడా, లేదా అన్న దానిపై క్రైస్తవ విశ్వాసం యొక్క చెల్లుబడి ఆధారపడియుంది. సువార్తలోని ఈ విషయాన్ని నేడు క్రైస్తవులనబడినవారు గ్రహించకపోవుట ఎంతో హాస్యస్పదం.

## దీనికి రుజువు ఏది?

ప్రభువు యొక్క పునరుత్థానం గూర్చిన చర్చనీయాంశంలో మనము ఎలా త్రొట్టుపాటు కలిగివున్నామన్నది మనకు కళ్ళకు కట్టినట్టవుతుంది. అయితే వాస్తవమైన ప్రశ్నకు మనము తిరిగి వద్దాము. యేసు మరణంనుండి లేచాడు అన్న వాస్తవ రుజువులు మనకు లభిస్తున్నాయా?[1]

### పురాతన ఆధారాలు

క్రొత్త నిబంధన రచనలే ఈ అంశానికి సాక్ష్యధారాలుగా ఉన్నాయి. ఒక ప్రాముఖ్యమైన విషయం ఏమనగా పురాతన ప్రతులు దీని గురించే మాట్లాడుతున్నాయి, అదేమనగా, యేసు మరణంనుంచి లేచాడు అని! నాల్గు సువార్తలు కూడ యేసు లేచాడు అనే సత్యాన్ని నివేదిస్తున్నాయి. పౌలు రచనల ప్రకారం (1 కొరింథీయులకు 15; రోమీయులకు 1:1-4). మరియు అపొస్తలుల కార్యంలో నమోదు చేయబడిన అపొస్తలుల బోధలు దీనిని స్పష్టం

చేస్తున్నాయి. పౌలు యొక్క వివరణలు ఒక ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి. ఎందుచేతనంటే, అవి సువార్తల కంటె 20 లేక 25 సంవత్సరాల ముందు వ్రాయబడినవి కాబట్టి, (అనేక అంచనాల ప్రకారం) క్రీస్తు శకం 50 సంవత్సరాల మధ్యకాలంలో క్రైస్తవుల యొక్క విశ్వాసం క్రీస్తు లేపబడనట్టయితే అంతా వృథా! అంటూ పౌలు ముందుగానే వ్రాసియున్నాడు (1 కొరింథీయులకు 15 అధ్యాయం చూడు). క్రీస్తు శకం 51-52 సంవత్సరముల మధ్య అతడు థెస్సలొనీకయ సంఘానికి కూడ యిదే విషయాన్ని 1 థెస్సలొనీకయులకు 4:14లో వ్రాశాడు: "యేసు మృతిపొంది తిరిగి లేచెనని మనము నమ్మినయెడల, అదే ప్రకారము యేసునందు నిద్రించినవారిని దేవుడాయనతో కూడ వెంటబెట్టుకొనివచ్చును." కొంతమంది ఈ యొక్క పునరుత్థానం ఒక కల్పన అంటు వాదిస్తారు. అది సువార్తల యొక్క వివరణ తర్వాత 40 సంవత్సరాలు లేక ఎక్కువ సంవత్సరాల మధ్య సంబంధించినది. యిలాంటి కల్పనలను అంగీకరించటానికి చాలా తక్కువ సమయం, కాని పౌలు యేసు ప్రభువు యొక్క మరణ పునరుత్థానం తరువాత *యిరవై* సంవత్సరాలకు వ్రాసివున్నాడు. యెరూషలేము పస్కా పండుగ సమయంలో జరిగిన ఈ గొప్ప సంఘటనలను కళ్ళారా చూచినవారు అప్పటికే బ్రతికున్నారు మరియు అలా జరగనట్టయితే, యేసు మరణం నుంచి లేవనట్టయితే దాని విషయం ఎంతగానో వాదించేవారే! పౌలు కూడ పునరుత్థానానికి తర్వాత ప్రత్యక్షతను గురించి ఎంతగానో మాట్లాడాడు, "అటుపిమ్మట ఐదువందలకు ఎక్కువైన సహోదరులకు ఒక్క సమయమందే కనబడెను" (1 కొరింథీయులకు 15:6). అలాంటప్పుడు పౌలు "ఈ సంఘటనను కళ్ళారా చూచినవారు ఉన్నారు, మీరే వెళ్ళి అడగండి!" అని ప్రజలతో అనగల్గేవాడు? అందువల్ల తానేమి చెప్పుతున్నది అది ముమ్మాటికి వాస్తవాలని పౌలు ఎంతో ధైర్యంగా ఉండేవాడు.

ప్రాచీన రుజువులున్నాయి యేసు మరణంనుంచి లేచాడు అనడానికి ఆధారాలుగా నిలిచాయి. ఏ ఒక్కటి కూడ ఆయన లేవలేదు అని చెప్పటం లేదు. పునరుత్థానంలేని క్రైస్తవ్యాన్ని మనం అంగీకరించగలిగితే, క్రొత్త నిబంధన గ్రంథకర్తల రచనల్లో ఆ విషయం కొట్టొచ్చినట్లు కనబడేది.[2]

**యేసు సమాధి చేయబడుట**

యేసు సిలువ వేయబడిన తర్వాత సమాధిలో పెట్టబడినాడు అన్న విషయం మనకు ముఖ్యం కాకపోయిన క్రొత్త నిబంధన రచయితలకు మాత్రం అది ఎంతో ప్రాముఖ్యమైనది. నాల్గు సువార్తలు యేసు సమాధి గురించి వివరించుట (మత్తయి 27:57-61; మార్కు 15:42-47; లూకా 23:50-56; యోహాను 19:38-42). ఈ వివరాలు కూడా యూదుల సమాధి ఆచారాలకు ఆధార రహితంగానే ఉన్నాయి. ఒకవేళ మనము పురాతన ఆధారాలను బట్టి నిర్ధారించవచ్చు. శవములు సమాధి చేయబడకముందు ఎంతో శుభ్రంగా కడగబడి సుగంధ ద్రవ్యాలతో సిద్ధపాటు చేయబడేవి (ఈ పరిమళ వాసనలు గౌరవ ప్రతిష్ఠలకు నిష్టగా నిలిచేవి), ఈ శవాలను తెల్లని వస్త్రంతో చుట్టేవారు. ఆదివారం తెల్లవారుజామునే స్త్రీలు సమాధి వద్దకు పరిమళ ద్రవ్యాలతో ఆయనను అభిషేకించడానికి వెళ్లారని. మార్కు 16:1 మరియు లూకా 24:1 తెలుపుచున్నది, సబ్బాతు త్వరలో వస్తుందని యేసును తొందరపాటుతో సమాధి చేశారన్న సంగతి మరచిపోవద్దు, అందువల్ల ఆయనకు "చేయవలసిన లాంచనాలను" చేయక

సమాధి చేసారని అర్థమవుతంది (యోహాను 19:41, 42). పెద్ద గుహలో గోడలకు ఉన్న పెద్ద రాళ్ళకు గుంటలు చేసి దాంట్లో శవాలను ఉంచి పెద్ద పెద్ద రాళ్ళతో మూసివేసేవారు. పాలస్తీనాలో యేసు కాలంలోనుండి యిప్పటికి కూడ ఉనికిలో ఉన్నాయి. యేసు యొక్క సమాధి గురించి ఈ సువార్తలన్నియు కూడ ఒకే విధమైన నివేదికలు అందిస్తున్నాయి, అంతే కాక మనకు దొరకిన ఆధారాలను బట్టి కూడ అవి సమాంతరంగా ఉన్నాయి.

మనకు లభించిన సమాచారాలను బట్టి యేసు యొక్క కథను సువార్తల్లో మనం గ్రహించిన దాన్నిబట్టి ఇవి ఎంతో వాస్తవమై ఉన్నది. పౌలు 1 కొరింథీయులకు 15:4 వచనంలో ఒక జాబితాను అందిస్తున్నాడు, అది యేసు యొక్క మరణం ఆయన సమాధి చేయబడుట "అతి ప్రాముఖ్యమైన సందేశంగా" ప్రకటించాడు. యేసు యొక్క మరణం ఆయన పునరుత్థానం అనేక ఆధారాలకు కారణంగా ఎలా నిలుస్తున్నది?

యిక్కడ ఇమిడియున్న ప్రాముఖ్యతను గ్రహించడం ఏమంత కష్టంకాదు. యేసు సమాధి చేయబడటం మరియు ఆయన మరణం, పునరుత్థానానికి నాంధి ప్రస్తావంగా నిలిచాయి. యేసు శారీరకంగా మరణించాడు అనేది క్రొత్త నిబంధనలో ఆయన "పునరుత్థానాన్ని" అర్థం చేసుకోవటానికి మనకు ఎంతో సహాయకరంగా ఉంటుంది. యింకో విధంగా చెప్పాలంటే, అది కేవలం ఒక "ఆత్మీయ పునరుత్థానం కాదు" (అది ఎలాంటి అర్థం యిచ్చినప్పటికి), యిక్కడ మరణించిన ఆయన శరీరం పునరుత్థానం అయినది అని మాత్రమే మనం గ్రహించాలి. పురాతన రచయితలు పునరుత్థానాన్ని గురించి వేసిన ప్రశ్నలకు, అడ్డంకులకు జవాబు యివ్వటానికి వ్రాసారేమో అన్న తలంపు కల్గుతుంది. ఆయన నిజంగా చనిపోలేదని అలాగే సమాధిలోనికి వెళ్ళాడని మరియు సమాధిలోనే తిరిగి ప్రాణం తెచ్చుకున్నాడని లేదా ఆయన మృత్యుంజయుడు అయినాడని అనగా అనేకులైన అనుచరుల హృదయాల్లో మాత్రమేనని శరీరకంగా లేవలేదని అనేక అపోహలు తలెత్తాయి, కాని సువార్తలు యేసు శరీరకంగా, భౌతికంగా మరణించాడన్న విషయం మనం స్పష్టంగా నమ్మాలని కోరుతున్నాయి. ఈ రోజున ఒక ఆధునిక వైద్యుడు తన ఆధునిక వైద్యకియ పరిశోధనలతో వైద్యపరంగా యేసు మరణించాడని స్పష్టంచేసేవాడు. బహుశ ఆయన నాడి పనిచేయకపోవడం, మెదడులోని కణాలు అలలు పనిచేయకపోవటం మరియు ఉచ్ఛ్వశ, నిశ్చ శ్వాసలు ఆయన దేహంలో లేకపోవటం గమనించినప్పటికి, యేసు మరణించాడు కాబట్టి వాస్తవంగా ఆయన సమాధి చేయబడ్డాడు, యిది ఆయన పునరుత్థానానికి నాందిగా నిలిచింది.

యేసు గనుక సమాధి చేయబడినట్టయితే, ఆయన శరీరానికి ఏదో ఒకటి సంభవించాల్సివచ్చేది. అలాంటప్పుడు యూదా అధికారులకు లేదా పిలాతుకును, యేసు దేహాన్ని సమాధిలోనుండి తీసుకొనిరావటం ఎంతో సులభమయ్యేది! ఈ విధంగా ఆ దినాల్లో ఉద్భవించిన క్రైస్తవ ఉద్యమాన్ని వారు త్రొక్కివేసివుండేవారు కదా! వారు ఏమియు చేయలేకపోయారు. ఆశ్చర్యంగా వారు ఏమిచేయలేరు!

**ఖాళీ సమాధి**

యేసు యొక్క స్నేహితులు యేదేవిధంగా ఆయన శత్రువులు సమాధి ఖాళీగా ఉండటం కనుగొన్నారు, ఆదివారం తెల్లవారుజామున సమాధి వద్దకు వెళ్ళిన స్త్రీలు కూడ సమాధి ఖాళీగా ఉండటం కనుగొన్నారు. అది ఎంతో వివరించ దగినటువంటి విషయం, వారు

ఒక వేళ వేరే సమాధికి వెళ్ళారేమో? అది ఎవరు వాడని సమాధైవుండవచ్చేమో? మార్కు 15:47 యేసు యొక్క సమాధిని గూర్చిన వివరణ దీనికి సరిపోతుంది: "... మగ్దలేనే మరియయు, యోసేపు తల్లియైన మరియయు, ఆయనను ఎక్కడ పెట్టారో కనుకొనట ానికి వారు వెతుకుచున్నారు." లూకా 23:55 వచనములో కూడ యిలా చేర్చబడింది, "గలిలయనుండి ఆయనను అనుచరించినటువంటి స్త్రీలు ఆయన ఉంచిన సమాధిని, ఆయన సమాధిచేయబడిన విధానాన్ని కనుగొన్నారు." లూకా వ్రాసిన విధంగా చూచినట్టయితే ఆ స్త్రీలు ఆ చీకట్లో వేరే సమాధికి వెళ్ళరేమో? అన్న అనుమానం కల్గుతుంది.

యేసు యొక్క ఖాళి సమాధి గురించి స్పష్ట వివరణ యివ్వబడవలసి వస్తుంది అని అంటారు కొంతమంది. అది తార్కికం, కాదా? ఎవరైన అధికార్లు జాన్ ఎఫ్. కెనెడి గారి సమాధిని ఆర్లింగ్‌టన్‌లోని జాతీయ సమాధుల తోటలో కనుగొన్నదైతే అది గనుక ఖాళీగా ఉన్నట్లయితే, యిక ఆదేశాల గురించినటువంటి వివరాలగురించి ఎంత తర్కవాదం, ఎంత గాలింపులు జరిగాయో బహుశ తెలియకపోవచ్చు కదా! అసలేమి జరిగిందో అన్న విషయాలను ఖూలంకుషంగా పరీక్షించడం జరుగుతుంది. బహుశ ఎక్కడోవుండి ఉండాలి. కాని యిది యేసు శరీరానికి సంబంధించిన దానికి అంటే వేరుగా ఏమిలేదు. యిది గనుక సమాధిలో లేనట్టయితే, మరి ఎక్కడ ఉండివుంటుంది?

పునరుత్థానాన్ని వ్యతిరేఖించటంలో పునరుత్థానం అపొస్తులులు వారి వారి పునరుత్థానాన్ని గురించిన బోధల్లో ఈ ఖాళీ సమాధి గురించి ప్రత్యేకంగా చెప్పలేదు అని కొందరు అంటారు. ఇదంతా ఆధునిక సంబంధమైన అడ్డంకులే గాని పురాతన కాల సత్యాలు మాత్రము కాదు. అందవల్ల యిది పెద్దగా పంట్టించుకొన అవసరం లేదు అని కొందరి అర్థం. ఎలాగైతేనేమి పేతురు పెంతుకొస్తు పండుగ నాడు ప్రసంగాన్ని మనం గమనిద్దాము (అపొస్తులుల కార్యములు 2:22-36). పేతురు తన ప్రసంగాన్ని దావీదు కీర్తనలు 16ను ఆధారం చేసుకొని దేవుని "పరిశుద్ధుని" శరీరం కుళ్ళు పట్టదని స్పష్టీకరించాడు, "సహోదరులారా, మూలపురుషుడగు దావీదునుగూర్చి మీతో నేను ధారాళముగా మాటలాడవచ్చును. అతడు చనిపోయి సమాధి చేయబడెను; అతని సమాధి నేటివరకు మన మధ్యనున్నది" (అపొస్తులుల కార్యములు 2:29). పేతురు యేసుయొక్క ఖాళీ సమాధిని గూర్చి ప్రత్యేకంగా ప్రస్తావించలేదు కాని, అది మాత్రం స్పష్టమౌతుంది: యేసు సమాధి ఖాళీగా ఉన్నది, దావీదు సమాధి ఖాళీగా లేదు. దీనికి తోడు తిరిగి లేచిన క్రీస్తును కళ్ళార చూచిన అపొస్తులుల యొక్క సాక్ష్యం బలంగా నిలుస్తుంది. ఖాళీ సమాధి రుజువులకు ఎంతో దూరంగా అంత పట్టించుకోనంతగా ఉన్నట్లు సహజంగా మనకు లభిస్తున్నది.

కొంతమంది అనుమానస్థులు అటువంటి పండితుల సమాధిని గూర్చినటువంటి ప్రస్తాపనలు, చర్చలు, ఎన్ని చేసినప్పటికి ఖాళీ సమాధిని గురించి వాస్తవమును కాదనడం అంత వృథా. కొందరు ఏదో దీన్ని వ్యంగ్యంగా, ఆటకాయితనంగా మాట్లడినప్పటికి అవన్ని పునరుత్థానమందు విడిపోయాయి. యేసు యొక్క దేహాన్ని ఆయన శత్రవులు ఎత్తుకొని పోయారు అన్న పుకార్లు ఈ పునరుత్థాన కథను తప్పుగా చేయాలని ఎన్ని కథలు వల్లించినా అదంతా వ్యర్థంగానే తయారయింది. తర్వాత మరొక అపోహ, ఆయన శిష్యులు ఆయన దేహన్ని ఎత్తుకొనిపోయి ఆయన నిజంగా లేచాడు అని ఎందుకు అనుకోవలనన్న ఉద్దేశం వృథా అవుతుంది. ఎందుకంటే, వారు ఈ పునరుత్థాన సత్యాన్ని నిరూపించడానికి వారి

ప్రాణాల్ని ఫణంగా పెట్టారు. మరొక వివరణ, మరొక ఆలోచన, "... మూర్ఛ సిద్ధాంతం" (యేసు నిజంగా చనిపోలేదు ఆయన సమాధిలోని చల్లని వాతవరణంవలన తిరిగి స్పృహను పొందాడు అన్నది) దీనికి ఎలాంటి ఆధారాలు కూడ లేవు; ఎలాంటి ఆలోచనలు చేయవలసిన అవసరం లేదు, లేక పట్టించుకోలేదు. అంతగా ప్రస్తావించే అవసరం కూడ లేదు.

ఇటీవల కాలంలో, జీజస్ సెమినార్ సభ్యుడు జానే డొమినిక్ క్రాసాన్, క్రొత్త విధానంలో, అసలు యేసు దేహాన్ని సమాధి చేయలేదు అని వాదించడం మొదలు పెట్టాడు. అతను ఏమి అంటున్నాడంటే, యేసు యొక్క శత్రువులు ఆయనను, ఆయన స్నేహితులు సకల లాంఛనాలతో సమాధి చేయడానికి వీలులేకుండా దాన్ని వారికి యివ్వలేదని అందువల్ల ఆయన దేహాన్ని సమాధిలో విసిరివేశారు అని, ఆయన దేహాన్ని కుక్కలు తిన్నాయని పుకార్లు కల్పించాడు.[3] అలాంటప్పుడు అరిమతయియ యోసేపు, సన్ హెడ్రిన్ సభలో గౌరవ ప్రతిష్టలు కల్గిన సభ్యుడు పిలాతు నొద్ద యేసు దేహాన్ని తనకు అప్పగించుమని అడిగి ఆ దేహాన్ని చక్కగా సమాధి చేసిన వారిని గురించి సువార్తలచే ముద్ర పెట్టుచున్నదాన్ని కొట్టివేసినంత పని అవుతుంది. క్రాసన్ (చరిత్రాత్మిక ఆధారాలు లేకుండా) యిది జరిగింది అని వాదిస్తున్నాడు. "వారికి గనుక శక్తి ఉన్నట్టయితే వారు ఆయనకు స్నేహితులుగా ఉండేవారు కాదు, వారు గనుక ఆయన స్నేహితులు అయినట్టయితే వారికి శక్తి లేదు" అని అంటున్నాడు.[4] ఇది ఎలాంటి రుజువులు లేకుండా ఒక చరిత్రాత్మక సంఘటన జరిగిందని చెప్పటం ఏమంత సభబుగా లేదు, క్రాసన్‌గారు వాదిస్తున్నటువంటి వాదన ఏమిటంటే, యేసు యొక్క దేహం సమాధి చేయబడలేదని, కాని దీన్ని మనము అసలేంటో అన్న విషయాన్ని తెరచి చూడాలని: ఆయన ఖాళీ సమాధి గురించిన వివరణను మనం విస్మరించటానికి చేసే ప్రయత్నం.

**పునరుత్థాన నివేదికలు**

యిక్కడ పునరుత్థాన నివేదికను కొంత లోతులోకెల్లి ఆలోచించవలసిన సందర్భం, దీనికి ఆది క్రైస్తవ సంఘం (దీన్ని పౌలు స్థాపించాడంటారు) వారి నూతన మత విధానాన్ని బలపరచుకోవడానికి ఈ పునరుత్థాన సత్యాన్ని అడ్డం పెట్టుకున్నారని; అది వాస్తవమని వాదిస్తున్నారని ఒక ఆలోచన తలెత్తింది, అంటే యేసు క్రీస్తు తాను మెస్సీయ కాదని, లేదా దేవుని కుమారుడను కాదని, ఆయన అద్భుతాలు చేయలేదని, లేదా మరణంనుంచి లేయనే లేదనే భావం. దీనంతటికి సారాంశం, దేనికి దాని తెస్తుదంటే సువార్త రచయితలు ఎంత కల్పిత కథలు, అల్లరని (నల్గురు రచయితలు వేరువేరుగా వ్రాసారు ఎందుకంటే వారు యిచ్చిన వివరణలో ఒకరికొకరు సమ్మతించిన వారుకారు) యేసు సమాధినుంచి లేచి తిరిగి యిప్పటికి బ్రతికివున్నాడని. మొదట్లో ఈ వాదం ఎంతో తత్వ విధానంలో భాగానే కనిపించవచ్చు, కాని దాని వెనుక అనేక వాదోపవాదాలు దాగివున్నాయి.

మత్తయి, మార్కు, లూకా, యోహానులు గనుక ఈ పునరుత్థాన కథను అల్లినట్టయితే దీన్ని కళ్ళారా చూచిన వారిని గురించి ఎందుకు వివరణ నమోదించలేదు? ఈ నాల్గు సువార్త వివరణలో యేసు మరణించాడని మరియు ఆయన సమాధి చేయబడ్డాడని, కాని ఈ స్త్రీలు ఆదివారం తెల్లవారుజామున వెళ్ళినప్పుడు సమాధి ఖాళీగా ఉండటం కనుగొన్నారు. యేసు ప్రభువు సమాధినుండి వచ్చిన క్షణంలో దాన్ని సూచిన సాక్షులు ఎవరులేరు – అది ఖాళీ సమాధిగానేవున్నది. కాని కొంత సేపట్లో తిరిగిలేచినక్రీస్తు కళ్ళముందు కనబడుచున్నాడు.

(మత్తయి 28:11వ వచనంలో సమాధికి కావలిగావున్న సైనికులు యేసు ప్రభువు బయటికి రావటం చూశారనే తలంపు వ్యక్తం చేయబడుతుంది. కాని అది అంత సవివరంగా లేదు, "అదంతా జరిగిపోయింది" దాని గూర్చి దీంట్లో తప్పక చర్చించడం జరిగింది.") ఏదైన కల్పనా కథను అల్లడం యిలాంటి చాకచక్యమైనదియు, ఒప్పలేనిదియు అయిన విధానం అయింది. ఒకవేళ గనుక ఈ కథ ఏదో కనిపెట్టబడిందయితే (ఈ నల్గురు సువార్తికుల గురించి చెప్పబడినరీతిగా) ఒప్పించదగ్గ సాక్షాలను కూడ అందించవలసి వచ్చేది. యూదుల ప్రధాన యాజకులు అక్కడవుండి ఉండాల్సింది, లేదా పిలాతైనా ఉండివుండాల్సింది. తద్వారా నిజంగా క్రీస్తు లేచాడా అనేది వారు పరీక్షించివుండడానికి యిక్కడ ఈ నల్గురు రచయితలు ఆ సాక్షులు ఎవరో అన్న విషయాన్ని వివరించడానికి వారు ప్రయత్నించలేదు. ఎందుచేతనంటే, వారు వ్రాసింది సత్యం కాబట్టి, యింకో మాటలో చెప్పాలంటే, వారికి తెలిసింది తప్ప ఎక్కువగా చెప్పడానికి వారు ప్రయత్నించలేదు అని దీని అర్థం.

యిక్కడ మరో విషయాన్ని పరిక్షించవలసివున్నది, మొదటిగా ఈ ఖాళీ సమాధిని చూచినవారు, తిరిగి లేచిన క్రీస్తును చూచినవారు స్త్రీలు అయివున్నారు. అది బహుశ ఈ రోజుల్లో ఆశ్చర్యం అనిపించక పోవచ్చును, కాని మొదటి శతాబ్దపు యూదా మతంలో ఇది వరకు సాక్షులు లేరు అన్నంతగా పరిగణించబడింది. స్త్రీలు న్యాయస్థానంలో యిచ్చే సాక్ష్యాలు సరైన ఆధారాలు లేని సాక్షులుగా పరిగణించబడ్డాయి. క్రొత్త నిబంధన యేసు యొక్క పునరుత్థానం గూర్చి తెలియచేయటంలో యిక్కడ ప్రతిబింబిస్తుంది. లూకా ఈ స్త్రీల గురించి వ్రాస్తూ వారు శిష్యుల వద్దకు వెళ్ళి అక్కడ ఏమి చూశారో అన్నదానికి వారికి తెలియజేయటం గురించి వ్రాసాడు, "అయితే వారి మాటలు వీరి దృష్టికి వెఱ్ఱిమాటలుగా కనబడెను గనుక వీరు వారి మాటలు నమ్మలేదు" (లూకా 24:11). మరియు ఈ పురుషులు యేసు ప్రభువు లేచాడు అన్న విషయాన్ని నమ్మడంలో ఎందుకు వెనుకంజవేశారు అన్నదాన్ని సువార్తలు ఎంతో ఖండిస్తున్నట్లు ఉన్నాయి. గలిలయలోని ఒక కొండ మీద యేసు ప్రభువు శిష్యులకు ప్రత్యక్షమైనప్పుడు వారు "ఆయనను ఆరాధించారు. మరికొందరైతే అనుమానాలను వ్యక్తం చేశారు" అని మత్తయి 28:17లో వ్రాయబడివున్నది. అప్పుడు తోమా యేసు లేచాడని ఆయన యితర శిష్యులకు కనిపించాడని విన్నప్పుడు యిలా అన్నాడు, "మేము ప్రభువును చూచితిమని అతనితో చెప్పగా అతడు – నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆ మేకుల గురుతులో పెట్టి, నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితేనే గాని నమ్మనే నమ్మనని వారితో చెప్పెను" (యోహాను 20:25). అవిశ్వాసులైనటువంటివారు యేసు యొక్క పునరుత్థాన సత్యాన్ని గ్రహించేంతవరకు వారిని ఒప్పించడానికి ఈ రచయితలు శ్రమపడుతున్నారంటే, యేసుకు ఎంతో సన్నిహితంగా ఉన్నవారు సహితం నమ్మటం లేదంటే ఎంత విడ్డూరం! మరియు యేసు పునరుత్థానం గురించిన మొట్టమొదటి సాక్షుల సాక్ష్యాధారాలు సహితం యిక్కడ పనికిరాలేదంటే ఎంత ఆశ్చర్యంగా ఉన్నది! అందువల్ల ఈ కథ చెప్పటం ఏమంత ఒప్పించుటకు అనుకూలమైనది కాదు కదా! యిక్కడ మత్తయి, మార్కు, లూకా, యోహానులు తాము చూచినది తాము నమ్మినది, తాము సత్యమని గ్రహించినది, గనుక వాస్తవం కానట్టయితే వాటిని వివరించడంలో, ప్రజలను ఒప్పించడంతో యింత ప్రయాసపడి ఉండవలసి వచ్చేది కాదు.

**పునరుత్థానం తర్వాత ప్రత్యక్షతలు**

ఐదవదిగా, యేసు పునరుత్థానుడైన తర్వాత ప్రత్యక్షపర్చుకొన్న విధానాల గురించి మనకు చెప్పబడింది. పౌలు తాను కొరింథీ సంఘంవారికి వ్రాసిన వివరాల్లో యేసు యొక్క మరణం, సమాధి చేయబడటం, మరియు పునరుత్థానము, మరియు తన అనుచరులకు అనేకసార్లు ప్రత్యక్షపరచుకొనటం, కనబడటం గురించిన ప్రాముఖ్యతను మొదటిగా యిచ్చాడు (1 కొరింథీయులకు 15:5–8; మరియు అపొస్తలుల కార్యములు 1:3 చూసినట్ట యితే యేసు ప్రభువు నలువది దినాలు ప్రత్యక్షపరచుకోవటం గురించి వ్రాయబడియున్నది). యేసు తన 11 మంది శిష్యులకు మాత్రమే కాదు కనిపించింది, దాదాపు "500మంది కంటె" ఎక్కువ సహోదరులకు ఒక్కసారి కనిపించాడు (1 కొరింథీయులకు 15:6), తర్వాత యాకోబుకు కనబడ్డాడు (బహుశ యేసు యొక్క సహోదరుడు) తర్వాత చివరిగా పౌలుకు కనబడినాడు. ఈ యొక్క ప్రత్యక్షతలలోని కొన్నింటిని, అన్నిటిని కాక, నాల్గు సువార్తల్లో నమోదు చేయబడివున్నది. తర్వాత పౌలు యొక్క మార్పు మరియు అతడు ఒక అపొస్తలుడుగా పిలువబడడానికి సంబంధించిన అపొస్తలుల కార్యములు 9; 22; 26లోని వివరాల్లో ఈ వివరాలు చేకూర్చుబడ్డాయి.

యేసు యొక్క అనుచరులు కూడ నమ్మడానికి ఎంతో వెనుకంజ వేశారు. యేసు యొక్క పునరుత్థానం తర్వాత ఆయన వారికి కనిపించినప్పుడు తన స్వంత శిష్యులను సహితం, తన పునరుత్థానం పట్ల ఒప్పించవలసివచ్చింది, తర్వాత ఆయన మరణంనుంచి లేవడానికి గల కారణం వారి సాక్ష్యాలను బలపరచడానికి వారిని యింకా ప్రోత్సహించడానికి అయివున్నది, అదే వారి యొక్క భవిష్యత్తు సేవా కార్యక్రమము. ఆయన అనేకసార్లు కనిపించడము అదే మాదిరిగా అనేక వ్యక్తులకు కనిపించడం తర్వాత పౌలు కొందరిని వ్యక్తిగతంగా సంప్రదించి ఈ పునరుత్థానాన్ని చరిత్రాత్మక వాస్తవమైన సంఘటనగా నిరూపణ చేయగల్గినాడు.

**మార్పులు**

యేసు యొక్క పునరుత్థానం రుజువులు, సౌలు, యాకోబు యొక్క మార్పుకు తార్కానంగా ఉన్నాయి. అపొస్తలుడైన పౌలు గతంలో తర్సీసువాడై పౌలు అని పిలువబడ్డాడు, కాబట్టి ఈ నాడు అతడు అపొస్తలుడుగా మారాడంటే ఏలాంటి అపనమ్మికగల వ్యక్తికూడ ఒప్పుకోక తప్పదు. అతడు క్రైస్తవులను హింసించే ఉద్యమాన్ని నడిపించినవాడు (చూడు అపొస్తలుల కార్యములు 9; 22; 26; గలతీయులకు 1:13, 14; 1 తిమోతి 1:12–15). అపొస్తలుల కార్యంలో చూచినట్టయితే అతడు సంఘానికి గర్భ శత్రువుగా నిలిపినట్లు చూపబడింది. అయితే అతని మార్పు తర్వాత సంఘం అతని సహవాసంతో అంతులేని శాంతి సమాధానాలు అనుభవించింది (9:31). అదేవిధంగా "యాకోబుకు" కూడ కనబడినాడని పౌలు వ్రాసాడు (1 కొరింథీయులకు 15:7). యింతకు ముందు కూడ "12 మందికి" కనబడ్డాడని (5 వచనం) మరియు అపొస్తలులకందరికి కనబడ్డాడని (7 వచనం) అతడు తెలిపాడు. ఈ యాకోబు అపొస్తలుడు కానట్టు కనిపిస్తుంది. ఈ యాకోబు ఎవరు? మరి పౌలు యితని గూర్చి ప్రత్యేకంగా వ్రాయటానికిగల ప్రాముఖ్యత ఏమిటి!

దీనికిగల వాస్తవ వివరణ ఏమిటంటే అతడు యేసు ప్రభువు యొక్క సహోదరుడు మరియు అతడు ఆది సంఘాన్ని నడిపించిన గొప్ప నాయకుడు మరియు క్రొత్త నిబంధనలోని

యాకోబు ప్రత్యేక గ్రంథకర్త యితడే. పౌలు ఎలా మారిపోయాడో అదేవిధంగా యేసు దర్శనంవల్ల యాకోబు మారిపోయాడు. యేసు కుటుంబము వారు, "సంగతి విని, ఆయన మతి చలించియున్నదని చెప్పి" ఆయనను పట్టుకొనబోయిరని మార్కు 3:21 ప్రస్తావిస్తుంది, ఆయన కుటుంబం యేసును బంధించాలని సమకూడారు. "యేసుకు" మతి చెలించింది అని ఆయనపై నింద మోపుతు శిక్షించాలని ప్రయత్నించారు. అందువల్ల యేసు కుటుంబ సభ్యులు కూడ ఆయన మాటలు, మరియు క్రియలు పిచ్చివి అన్నట్టు భావిస్తు ఆయనను కఠినంగా శిక్షించాలని ప్రయత్నించారు. బహుశ అందుకేనేమో ఒకసారి ఒక గుంపు వచ్చి యేసుతో యిలా అన్నారు, "ఇదిగో నీ తల్లియు నీ సహోదరులును వెలుపల ఉండి, నీకోసరము వెదకుచున్నారని ఆయనతో చెప్పగా, ... దేవుని చిత్తము చొప్పున జరిగించువాడే నా సహోదరుడును సహోదరియు తల్లియునని చెప్పెను" (మార్కు 3:31–35). యోహాను 7:5 యిలా అంటుంది. "ఆయన సహోదరులైనను ఆయనయందు విశ్వాసముంచలేదు"; అపొస్తలుల కార్యములు 1:14 యిలా అంటుంది. యేసు యొక్క పునరుత్థానం, ఆయన పరలోకానికి ఆరోహణమయిన తర్వాత, మిగిలిన పదకొండు అపొస్తలులు "వీరందరును, వీరితో కూడ కొందరు స్త్రీలును, యేసు తల్లియైన మరియయు *ఆయన సహోదరులును* ఏకమనస్సుతో ఎడతెగక ప్రార్థన చేయుచుండిరి" (నొక్కి చెప్పింది నాది). యేసు ప్రభువు యొక్క సిలువ మరణం మరియు అపొస్తలుల కార్యములు 1వ అధ్యాయం మధ్య కాలంలో యాకోబు ఒక విశ్వాసియైయ్యాడు. యేసు పునరుత్థానం తర్వాత ప్రత్యక్షమైన వివరణలో పౌలు విషయములో జరిగినవిధంగానే యాకోబు విషయం కూడ చేర్చుకోవచ్చు. ఈ యిద్దరి విషయంలో మనం గతములో వారికి యేసును గూర్చిన విషయంలో సరైన స్పందన లేదు, కాని అటువంటివారే తర్వాత మార్పు చెందారంటే యిక అంతకంటే ఉల్లాసభరితమైన వివరణ ఎందుకు.

**సమర్పణయుత భక్తితో**

ఆయన శిష్యులు పునరుత్థాన సత్యాన్ని ప్రకటించడానికి తమ ప్రాణాలైనా ఫణంగా పెట్టడానికి వెనుకంజ వేయలేదు. ఆది సంఘం క్రైస్తవ ఆచారాల ప్రకారం, యేసు యొక్క అపొస్తలుల (యోహాను, యూదా తప్ప) సాక్ష్యాన్ని బట్టి అనగా యేసు సిలువ వేయబడ్డాడు మరణం నుంచి తిరిగి లేచాడు అని చెప్పినందువల్ల వారు నూతన సాక్షులయ్యారని వారు మరణించడానికి కూడ వెనుకంజ వేయలేదు అంటే అది వివరించడానికి సాధ్యపడనిది. ఎందువల్లనంటే, వారిలో ఒకడు అబద్ధం అని ఖచ్చితంగా ఆ కథను, ఆ కథలోని వాస్తవాలనంతటిని కట్టు కథగా భావించినవారు, బట్టబయలు చేసి ఉండేవారు, కాని చరిత్రాత్మక రుజువులనుబట్టి వారిలో ఎవరూ అలా చేయలేదని అర్థమౌతుంది.

**సంఘము**

ఆది సంఘం ఉనికిలోనికి వచ్చిందంటే దాని వెనుకవున్న చారిత్రాత్మక నిరూపనలు ఎవరు కాదనలేరు. యేసు మరణం తర్వాత సంఘం ఎంతో విస్తరించింది. ఈ రోజు వరకు కూడ అదే విధంగా జరుగుతుంది. ఈ చారిత్రాత్మక గట్టాలను వివరించడానికి ఏదో ఒక వివరణ కావల్సివున్నది. ముఖ్యంగా యేసు యొక్క అనుచరులు తరచుగా

హింసించబడ్డారు, చంపబడ్డారు. ఈ హింసకు సంబంధించిన ఉద్యమాలు లేచాయి, క్రైస్తవ్యాన్ని ఒక మహత్కరమైనదానిగా గ్రహిస్తున్నారు. అది అకస్మాత్తుగా ఎక్కడలేని వేగంతో విస్తరించింది, కాబట్టి యేసు మరణంనుంచి లేచాడు అన్న దృఢమైన ఒప్పుకోలు ఆయన అనుచరులకు వ్యక్తపరచడానికి గొప్ప బలమైన కారణాన్ని ప్రసాదించింది. జేమ్స్ డి. జి. డన్ అనే ప్రముఖుడు ఈ విధంగా అంటున్నాడు, "క్రైస్తవ ఉద్యమం యేసు తన అనుచరులపై, మనసులపై వేసిన చెరగని ముద్ర మరియు సువార్తల్లో తనను గూర్చిన వాస్తవాలతో వారిని ఆకర్షించడం మాత్రమే. చారిత్రాత్మక క్రైస్తవ్యం నజరేయుడైన యేసు ప్రజలను ఉత్తేజితులను చేయటమే దానికి కారణం."[5] క్రొత్త నిబంధన అంతటిలో ఆయన పునరుత్థాన సత్యాన్ని గురించి "ప్రాముఖ్యత" ఉన్నది. ఆయన "భావన" క్రొత్తనిబంధనలోని ఆయన పునరుత్థాన వివరణకు కారణమైనది. బెన్ విథరిన్‌టన్ III యిలా తీర్మాణాన్ని వ్యక్తం చేస్తున్నాడు,

> ... సిలువ మరణం తర్వాత సంఘాన్ని ఉజ్జీవింపచేయుటలోనికి ఒక అద్భుతం కావాల్సివచ్చింది. యేసు యొక్క అనుచరులకు సహితం అవసరమైంది. గతంలోని రుజువులనుబట్టి చూస్తే యేసు యొక్క పురుషులైన అనుచరులు అంతా కూడ ఆయనను ఏకాకిని చేశారు, వారే యేసును పట్టించారు. అదే సమయంలో ఆయన మరణాన్ని వీక్షించిన కొందరు స్త్రీలు ఆయన సమాధిని పుష్పాలంకరణ చేశారు. యిది ఒక చారిత్రాత్మక సంఘటన. పునరుత్థానం అనునది యేసు యొక్క కథను ఎంతో బలపర్చింది. లేనట్టయితే అదంతా ఒక చరిత్ర అన్న చెత్త బుట్టలో వేయబడివుండేదే.[6]

## ఆయన యింకా బ్రతికేవున్నాడా?

యేసు ప్రభువు మరణంనుంచి లేచాడు ఆయన సజీవుడు. తండ్రి కుడి పార్శ్వములో ఆయన ఆసీనుడైవున్నాడు (మార్కు 16:19). క్రైస్తవ విశ్వాసానికి యిది తాళపు చెవిగా ఉన్న మాటలను పౌలు యిలా వ్రాస్తున్నాడు,

> ఇప్పుడైతే నిద్రించినవారిలో ప్రథమఫలముగా క్రీస్తు మృతులలోనుండి లేపబడి యున్నాడు. మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానమును కలిగెను. ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. ... ఎందుకనగా తన శత్రువులనందరిని తన పాదముల క్రింద ఉంచువరకు ఆయన రాజ్యపరిపాలన చేయుచుండవలెను. కడపట నశింపజేయబడు శత్రువు మరణము (1 కొరింథీయులకు 15:20–26).

యేసు యొక్క జీవితం విశ్వాసియొక్క భవిష్యత్తుకు ఎంతో నిరీక్షణ ప్రసాదిస్తుంది. అది మరణమైనప్పటికి కూడ వారికి అది సమస్య కాదు.

హెబ్రీయులకు 7:23–25వరకు చూచినట్లయితే యేసు ఒక "ప్రధాన యాజకుడు" మరియు మోషే క్రింద పనిచేసినటువంటి అధికారులైన యాజకులకంటే కూడ యేసే ప్రాముఖ్యుడు మరియు ఆయన పరిచర్య "నిరంతరం కొనసాగినది" మరియు "ఈయన తనద్వారా దేవునియొద్దకు వచ్చువారి పక్షమున, విజ్ఞాపనముచేయుటకు నిరంతరము జీవించుచున్నాడు." యేసునందు విశ్వాసులైనవారు ఆయన మరణమందును ఆయన పునరుత్థానమందును మంచి నమ్మకంగలవారు. ఆయన మరణించుటయే కాదు తిరిగి లేచాడు, నిత్యం జీవిస్తున్నాడు. తనను నమ్మినవారికి నిత్యం సహాయం చేయటానికి సమీపంగా

ఉన్నాడు. ఆయనను అనుసరించేవారికి ఆయన దేవునివద్ద విజ్ఞాపనచేసి ఆత్మీయముగా బలపరచుటకు సజీవుడై ఉన్నాడు.

యేసు ప్రభువు నిజంగా మరణంనుంచి లేచాడా? లేదా? అనేది ఒక ప్రాముఖ్యమైన ప్రశ్న. దాని రుజువులు మీరు చూచి, మీకై మీరే నిర్ణయించుకోండి.

---

సూచనలు

[1]ఈ వివరాలు యిందులో చర్చించబడింది, Gary L. Habermas, "Why I Believe the Miracles of Jesus Actually Happened," N. L. Geisler and P. K. Hoffman, eds., *Why I Am a Christian: Leading Thinkers Explain Why They Believe,* rev. and exp. ed. (Grand Rapids, Mich.: Baker Books, 2006), 126-34. [2]"తొలి క్రైస్తవ విధానం మనకు తెలియదు – కొన్ని పండితులచే కనుగొనబడ్డాయి – కాని అవి యేసు హీనంగా మరణించిన తరువాత దేవుడు ఆయనను లేపాడని హృదయ పూర్వకంగా దృఢపరచడం లేదు." (N. T. Wright, *The Challenge of Jesus: Rediscovering Who Jesus Was and Is* [Downers Grove, Ill.: InterVarsity Press, 1999], 126). [3]John Dominic Crossan, *Jesus: A Revolutionary Biography* (San Francisco: HarperSanFrancisco, 1995), 154. [4]John Dominic Crossan, *The Historical Jesus: The Life of a Mediterranean Jewish Peasant* (San Francisco: HarperSanFranciso, 1991), 393. [5]James D. G. Dunn, *A New Perspective on Jesus: What the Quest for the Historical Jesus Missed* (Grand Rapids, Mich.: Baker Academic, 2005), 22-23. [6]Ben Witherington III, *What Have They Done with Jesus? Beyond Strange Theories and Bad History - Why We Can Trust the Bible* (San Francisco: HarperSanFrancisco, 2006), 11.